


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం — ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 167 | గురువారం 26 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 167 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 26 THURSDAY february 2026 | PAGES : 8 | Rs :2-00

## వెలిగొండ పూర్తి కాకుండానే రజగన్ రిబ్బన్ కట్

### పనులు పూర్తయ్యాయని దొంగమాటలతో మోసం: వెలిగొండ పూర్తి చేసి రైతుల కష్టాలు తీరుస్తా
### పనిచేసే ప్రభుత్వాని అండగా ఉండాలి: ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా చేశా
### వెలిగొండ ప్రాజెక్టు పనులు పరిశీలించిన చంద్రబాబు



మార్కాపురం:జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. బుధవారం మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నా నని, అలాగే మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. బుధవారం దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కెనాల్‌లో సీఎం చంద్రబాబు తిరిగారు. స్థానికంగా ఏఏ పంటలు పండిస్తున్నారో అన్నదాతలని అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ పనుల గురించి అధికారులతో చర్చించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిలో వేగం పెంచాలని మార్గనిర్దేశర చేశారు. లలాగే, వెలిగొండ రెండో టన్నెల్‌లో పని చేస్తున్న ఇంజనీర్స్‌తో లైవ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టన్నెల్‌లో లైనింగ్ పనులని లైవ్‌లో పరిశీలించారు. జూన్ 15వ తేదీ నాటికి టన్నెల్‌లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తానని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రతి సోమవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంచి చేసిన వారికి అండగా ఉంటేనే మీ జీవితాలు మారతాయి. ప్రతి విషయంలో మీకు అండగా చంద్రన్న ఉంటాడు. మార్కాపురం జిల్లాను ఉద్యానవనంగా తయారు చేస్తాం. పండ్లతోటల వల్ల రైతుల ఆదాయం బాగా పెరుగుతుంది. గతేడాది హంద్రీనీవా ప్రాజెక్టుపై దృష్టి సారించా. ఈ ఏడాది వెలిగొండపై దృష్టి పెట్టానని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు



హైదరాబాద్,: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ÷ూజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

**ఇంటర్ పరీక్షకు 17 నిముషాలు ఆలస్యం**



ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి-బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్‌మిడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరాగాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది. కానీ అప్పటికే 9.05 గంటలు దాటిపోవడంతో అధికారులు శరణ్యను ఎగ్జామ్ సెంటర్2లోనికి అనుమతించలేదు. దీనిపై శరణ్య కాలేజీ సిబ్బందిని, ఉన్నతాధికారులను సంప్రదించింది. ఈ క్రమంలో తహశీల్దార్ సుజాత ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో శరణ్య 17 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్ వద్దకు వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. తమ భవిష్యత్‌కు సంబంధించిన పరీక్షలు రాసేటప్పుడు కచ్చితంగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ సూచించారు.

## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో శంతన్ భేటీ



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాల పై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్య లు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.

## ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయి కానీ: ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్

సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో తన పేరు ఉండటంపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్ గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు ఉన్నాయని, కానీ ఆయన నేరాల్లో భాగస్వామ్యం కాలేదని స్పష్టం చేశారు. జెఫ్రీ ఎప్‌స్టీన్స్‌తో తనకు సంబంధం ఉండటంపై బిల్ గేట్స్ తన గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు.తాను చట్టవిరుద్ధంగా ఏ పని చేయలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయని ఆయన అంగీకరించడం గమనార్హం. నేరాల్లో మాత్రం భాగస్వామ్యం లేదని 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో ఈ అంశాలను పేర్కొన్నారు.ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు, అతని సమావేశాలలో గేట్స్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొనడం తాను చేసిన తప్పు అని అంగీకరించారు. ఎప్‌స్టీన్ నేరాలు తమ ఫౌండేషన్ విలువలకు, లక్ష్యాలకు వ్యతిరేకమని తెలిపారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు తమ ప్రతిష్ఠకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు.

## కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ

### దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి: పసిపాప కుటుంబానికి కెటిఆర్ పరామర్శ



నాగర్‌కర్నూల్,: నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతిచెందిన ఘటనలో దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కెటిఆర్ పరామర్శించారు. తమకు న్యాయం చేయాలని చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. బాధిత కుటుంబం ఆందోళన చేస్తున్న శిబిరం వద్దకి వెళ్లి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారాయన. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఘోరాతి ఘోరమైన మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా చిన్నారిని హత్యచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిగుడ్డ ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. దేవుడు దర్శనం అడిగిన పాపానికి.. దాడి చేసి మానవత్వానికే మచ్చ తెచ్చారని ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలిపెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం. కులం, మతం లేదు.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మేం అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా కల్పించారు.

## రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

### బాన్సువాడలో శృతిమించిన ఎంఐఎం ఆగడాలు: కామారెడ్డి, నిజామాబాద్ ఘటనలపై డిజిపికి బిజెపి ఫిర్యాదు



హైదరాబాద్,: తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. కామారెడ్డి ఘటనలో కాంగ్రెస్ గూండాగిరి బయటపడిందన్నారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని రామచంద్రరావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు. చాంద్రాయణ గుట్ట, ముత్యాలమ్మ గుడి, సికింద్రాబాద్‌లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం శాఖ ఉందని.. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసులు అరెస్ట్ చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి–పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విడిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పొడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

# ఆటోలే ప్రచార సారథులుగా ఎంచుకున్న పోలీసులు

### అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిసిఎస్/బాపట్ల ఇంచార్జ్ డిఎస్పి పి.జగదీష్ నాయక్




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 25:
మాదకద్రవ్యాల మహమ్మారిని జిల్లా నుండి పూర్తిగా తుడిచిపెట్టే లక్ష్యంతో బాపట్ల జిల్లా పోలీసులు ఒక వినూత్నమైన అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, బుధవారం బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద సిసిఎస్/బాపట్ల ఇన్–చార్జ్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఆర్ రాంబాబు, జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించడమే కాకుండా, సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక పోస్టర్స్ ఆటోలకు అతికించారు. సాధారణంగా పాఠశాలలు, కళాశాలలు, జనసమ్మర్ధం గల ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే, సామాన్య ప్రజలలో సైతం ఈ అంశంపై పూర్తి అవగాహన పెంపొందించేందుకు పోలీసులు ఈసారి ఆటోలను ప్రచార వాహనాలుగా ఎంచుకున్నారు. ఆటోలలో నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు కాబట్టి, ఆటో లోపల, బయట అతికించిన పోస్టర్ల ద్వారా ప్రయాణికులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి సమాచారం సులభంగా చేరువవుతుంది. ఈ వినూత్న మార్గం ద్వారా ప్రతి ఒక్కరూ డ్రగ్స్ లేని సమాజం కోసం ఆలోచిస్తారనే సదుద్దేశంతో ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు నిత్యం ప్రజల మధ్య ఉంటూ పట్టణంలోని మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్తుంటారని, కాబట్టి వారు సమాజ రక్షణలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి సేవించినా లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ లు 1972, 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా ఎస్పీ అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని, వీటికి ప్రజల నుండి కూడా పూర్తి సహకారం లభిస్తే ఆశించిన లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని అధికారులు వెల్లడించారు.

# శనగ రైతులకు గిట్టుబాటు హామీ

### 28నుంచి పర్చూరు నియోజకవర్గంలో 19 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు



రాయల్ జర్నలిజం (పర్చూరు) ఫిబ్రవరి 25 : శనగ పండించిన ప్రతి రైతుకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీ నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా 19 శనగ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. రైతులు మధ్యవర్తుల బారిన పడకుండా నేరుగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే పంటను విక్రయించుకునేలా సమగ్ర చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోళ్లు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. శనగలకు క్వింటాలుకు రూ.5,875 కనీస మద్దతు ధర ప్రకటించిన నేపథ్యంలో రైతులు ధైర్యంగా ప్రభుత్వ కేంద్రాలను ఆశ్రయించాలని సూచించారు.

**పారదర్శకంగా కొనుగోళ్లు -- పూర్తి సన్నద్ధత**

కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, గోదాముల సదుపాయాలు, సిబ్బంది ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు ప్రక్రియను సులభతరం చేసి, సీఎం యాప్‌లో నమోదు చేసుకున్న రైతుల నుంచే కొనుగోళ్లు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

**చెల్లింపులు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి**

శనగ కొనుగోలు అనంతరం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా చెల్లింపులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తోందని పేర్కొన్నారు.

**దళారుల ప్రలోభాలకు దూరంగా ఉండాలి**

రైతులు దళారుల మాటలు నమ్మి నష్టపోవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించడం ద్వారా గిట్టుబాటు ధరతో పాటు పారదర్శక లావాదేవీలు జరుగుతాయని అన్నారు. అవసరమైతే 19 కేంద్రాలతో పాటు మరిన్ని కేంద్రాలు కూడా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

**ఆరు మండలాల్లో 19 కేంద్రాలు**

పర్చూరు నియోజకవర్గంలోని చిన్నగంజాం, ఇంకొల్లు, కారంచేడు, మార్టూరు, యద్దనపూడి, పర్చూరు మండలాల్లో మొత్తం 19 పీఏసీఎస్ కేంద్రాల ద్వారా శనగ కొనుగోళ్లు జరగనున్నాయి. రైతుల అవసరాన్ని బట్టి అదనపు సదుపాయాలు కూడా కల్పించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ కొనుగోళ్ల ద్వారా శనగ రైతులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాపట్ల జిల్లాలో 'సేవా సేతు' అమలు అభినందనీయం..... పీయూష్ కుమార్




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 25: జిల్లాలో పి4 స్ఫూర్తితో అమలు అవుతున్న 'సేవా సేతు' కార్యక్రమం అభినందనీయమని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ పేర్కొన్నారు. పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కేపీఐ), పి4 కార్యక్రమాలపై అమరావతి నుంచి హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు, ముఖ్య ప్రణాళిక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, సీవీఏపీ, డివిఏపీ బృందాలు, యంగ్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ జిల్లాలో అమలు చేస్తున్న చర్యలను వివరించారు. పి4 కింద చేపడుతున్న 'బాపట్ల సేవా సేతు' కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాల గుర్తింపు, దత్తత, ధృవీకరణ విధానాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల వారీగా సీవీఏపీ, డివిఏపీ బృందాల సమన్వయం, మౌలిక వసతుల వినియోగంపై సమగ్ర వివరాలు అందించారు.జిల్లా కేపీఐలో 83 స్కోర్ సాధించి 'ఏ' గ్రేడ్ పొందగా, ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు 85--87 మధ్య స్కోర్లు సాధించినట్లు వెల్లడించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ అన్ని జిల్లాలు నెలవారీ, వారవారీ సమీక్షలు నిర్వహించి ప్రతి నియోజకవర్గాన్ని 'ఏ ప్లస్' గ్రేడ్ దిశగా తీసుకెళ్లాలని సూచించారు.సమావేశంలో సీపీఓ సాల్మన్ రాజు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర ద్వారా చదువు నేర్చుకునే లబ్ధిదారులందరూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 25:అక్షరాంధ్ర కార్యక్రమం చదువు నేర్చుకునే లబ్ధిదారులందరూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యల పై విద్యాశాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ పి రంజిత్ బాషా అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వీక్షణ సమావేశం నకు హాజరైనారు. అక్షరాస్యత పెంచడం, డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్– అక్షర ఆంధ్ర కార్యక్రమము ప్రధాన ఉద్దేశ్యం అని కోన శశిధర్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో మన రాష్ట్రంలో గత నవంబర్ మాసము నుండి అమలు చేయడమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చదువు నేర్చుకున్న వారు చదవడం, రాయడం మరియు లెక్కలు చేయడం వంటి అంశాలలో ఏమాత్రం పురోగతి సాధించారని అంచనా వేయడానికి ప్రభుత్వం మార్చి 15వ తారీఖున ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. లబ్ధిదారులు వారికి వీలైన సమయంలో పరీక్షా కేంద్రానికి వచ్చి పరీక్షలు రాయవచ్చని ఆయన చెప్పారు. ఈ పరీక్ష 3 గంటల పాటు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తిస్తూ నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ, జాతీయ సార్వత్రిక విద్యాసంస్థ వారు సంయుక్తంగా అధికారికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని ఆయన చెప్పారు. ఈ పరీక్షలను లబ్ధిదారులకు అందుబాటులో వారి గ్రామాల్లోనే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని చదువు నేర్చుకున్న మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. వయోజన విద్య నేర్చుకునే మహిళలకు ఈనెల 28వ తారీఖున ఫ్రీ ఫైనల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనా శశిధర్ తెలిపారు. ఈ పరీక్షకు లబ్ధిదారులందరూ హాజరై వారి పురోగతిని పరీక్షించుకొని, మార్చి 15వ తారీకు జరిగే చివరి పరీక్షకు సన్నద్ధం కావాలని, లబ్ధిదారులందరూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్లకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో వయోజన విద్య జిల్లా నోడల్ ఆఫీసు మధుసూదన్ రావు, పిడి డిఆర్డిఏ సింగయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, బాపట్ల డిఎల్డిఓ విజయలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో స్వయంభు గణపతి ఆలయ వార్షికోత్సవం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 25:
మండల కేంద్రమైన వేటపాలెం పంచాయతీలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గల శ్రీ స్వయంభు గణపతి ఆలయ వార్షికోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్టుకు అభిషేకాలు నిర్వహించి నూతన పట్టువస్త్రాలతో అందంగా అలంకరించారు. తదనంతరం గణపతి హోమం జరిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# సి ఎం చంద్రబాబు గారిని కలిసిన డా.గొట్టిపాటి లక్ష్మీ - డా.లలిత్ సాగర్



రాయల్ జర్నలిజం (దర్శి )ఫిబ్రవరి 25 :వెలిగొండ ప్రాజెక్టులో ఫీడర్ కెనాల్ పనులకు రూ.456 కోట్లతో నిర్మించే ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు డా.గొట్టిపాటి లక్ష్మిలి. డా కడియాల లలిత్ సాగర్తేదీ : 25-2-2026 మార్కాపురం జిల్లాలో రూ.456 కోట్లతో నిర్మించే వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ పనులకు బుధవారం శంకుస్థాపనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారు , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గారు.మరియు రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రువర్యులు నిమ్మల రామానాయుడు గారు, ఎం.పి మాగుంట శ్రీనివాసరెడ్డి గారు, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఏరిక్షిన్ బాబు గారు ప్రజా ప్రతినిధులు, అధికారలు తదితరులు ఉన్నారు.

# వెలుగొండ పూర్తికాకుండానే జాతికి అంకితం చేసి జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారు



రాయల్ జర్నలిజం (మార్కాపురం)ఫిబ్రవరి 25 : ఎన్నికల్లో చెప్పిన మాటకు కట్టుబడి సీఎం చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశారు,త్వరలోనే వెలుగొండను పూర్తిచేసి ఉమ్మడి ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం మార్కాపురం జిల్లా వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ కి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు శంకుస్థాపన కార్యక్రమం అనంతరం మార్కాపురంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...వెలుగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే ఎన్నికల ముందు జాతికి అంకితం చేసి జగన్ జిల్లా ప్రజలను మోశారు. నాడు వెలిగొండ పూర్తయిందంటూ వైసీపీ నీలి మీడియాలో నానా హంగామా చేశారు, నేడు వైసీపీ నేతలు వెలుగొండకు నిధులు కేటాయించాలని మాట్లాడుతున్నారు. ఇంతకంటే మోసం ఇంకొకటి లేదు, ప్రజలు ఏమనుకుంటారోనన్న కనీస స్పృహ కూడా లేకుండా వైసీపీ నేతలు అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. వైసీపీవన్నీ ఫేక్ మాటలు, ఫేక్ రాజకీయాలే. ఎన్నికల్లో చెప్పిన మాటకు కట్టుబడి సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేసి ఉమ్మడి ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం, పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దుతాం. గత 5 ఏళ్లు జగన్ చేసిన మోసాలకే 11 సీట్లకు పరిమితమయ్యారు. జగన్ మాదిరి మేం ప్రజలను మోసం చేయం. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నాం. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# పిడికిలి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 25:




చేతివృత్తులైన భవన నిర్మాన కార్మికులు, వడ్రంగి, పెయింటర్స్ తదితర కార్మికులందరూ కలిసి పిడికిలి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది ఆశ్రమంలో వార్షికోత్సవం చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అనాధ వృద్ధ శరణాలయం శాశ్వత కన్వీనర్ డా. సత్రం మల్లేశ్వరరావు అనారు. పిడికిలి పౌండేషన్ వార్షికోత్సవం మండలంలోని



దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురంలోని అనాధ వృద్ధ శరణాలయం నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆశ్రమ వృద్దులకు టవల్స్, ఫ్రూట్స్ పంపిణీ చేసి ఆశ్రమానికి వేసవికి సంబంధించి 8 కూలింగ్ వాటర్ క్యానులను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలశెట్టి కోటేశ్వరావు, షేక్ మస్తాన్ వలీ, షేక్ నూరు మొహమ్మద్, పింజల నాగవరప్రసాద్, షేక్ నాగూర్ వలి, కోనేటి రజనీకాంత్, షేక్ సుభాని, గంటా చంద్రశేఖర్, మాచర్ల శివాజీ, ఉప్పుతెర్ల ఆదిశేషు, వుడవల్లి వీరభద్రచారి, గలభా వీరబ్రహ్మం, ఆశ్రమ కమిటీ అధ్యక్షులు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 25:
వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ తిరుమలశెట్టి ఝాన్సీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని పుల్లరిపాలెం ఒక కార్యకర్త పోస్టు కొరకు బీసీ డి, హెల్పర్ పోస్ట్ కొరకు చీరాల పాపరాజుతోట బిసి బి, చీరాల విఠల్ నగర్-2 జనరల్ (ఓసి), వేటపాలెం మండలం నాయనపల్లి-2 బీసీ ఏ, కొత్త రెడ్డిపాలెం జనరల్ (ఓసి), సిద్ధార్ కాలనీ బీసీ బి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు సిడిపిఓ తెలిపారు. దరఖాస్తురులు వారు దరఖాస్తు కేంద్రం ప్రాంతానికి చెందినవారై ఉండాలని, అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు పదవ తరగతి ఉత్తీర్ణత, ఆయా పోస్ట్ కు ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాలలోపు మహిళలు అర్హులని ఆమె తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తులను మార్చి 3వ తేదీ ఐదు గంటలలోపు కార్యాలయ పని వేళలలో ఐసీడీఎస్ ఆఫీసులో సమర్పించాలని కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బల్లలు, బీరువాకు సాయం

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 25:



వేటపాలెం పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో రామన్నపేటలోని వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్స్ కూర్చోవటానికి అనుకూలమైన బల్లలు మూడు, మెడిసిన్స్ జాగ్రత్త చేయుటకు అవసరమైన బీరువా నిమిత్తం రూ. 23,100 చెక్కును ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ జాష్టి సుధాకర్, ఓయస్ అబ్రహంలకు బుధవారం సంఘ కార్యాలయంలో అందజేయడం జరిగింది. సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజలు నివసించే ఈ ప్రాంత ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వసతులు నిమిత్తం సామాగ్రి అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు రామకృష్ణ, రంగనాథ గుప్తా, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ




రాయల్ జర్నలిజం ( కొమరోలు) ఫిబ్రవరి 25
మార్కాపురం జిల్లా కొమరోలు మండలంలోని ఉన్నత పాఠశాలలు అన్నిటికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం అందించామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు భారత ప్రభుత్వం ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని గుర్తించి భారత ప్రభుత్వం తరపున భారతరత్న ఇవ్వాలని చేసే కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొమరోలు మండలంలోని రాజుపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్రె వెంకట చంద్రశేఖర్ కి కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లూరి శివనాగేశ్వరరావు కి అల్లినగరం ప్రధానోపాధ్యాయులు మామిడి పద్మజకి కొమరోలు పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కేపీ చిన్న గురవయ్యకు యస్ బి ఎన్ ఆర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి సుబ్బారెడ్డి కి తాటిచెర్ల మోటు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు అందించారు. అనంతరం బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు ఆయన జయంతిని వర్ధంతిని అధికారికంగా ప్రకటించి ఆయనకు గుర్తింపు ఇవ్వాలని అదేవిధంగా రెండు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా అన్ని శాఖలలోనూ ఆయన యొక్క జయంతిని వర్ధంతిని నిర్వహించాలని కోరారు. ఆనాడు భారత దేశంలో ఉండేటువంటి సంస్కృతి సాంప్రదాయాలతో పాటు మనకు ఉండే సంపదను దోచుకోవడము అంగ్లేయులు యొక్క దౌర్జన్యాలను తట్టుకోలేక యువకుడైన ధైర్యవంతుడైన సాహసోపేతుడైన వీర సింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎదురు తిరిగి అన్యాయాన్ని అడ్డంగా తెగ నరికి నటువంటి వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని తెలిపారు చెదలు పడితే పురుగుమందు కొట్టి పారదోలినట్టు మన దేశానికి పట్టిన ఆంగ్లేయులు చెదలను తరిమే ఉద్దేశంలో ఆయన విరోచితమైనటువంటి పోరాటం చేసి మా దేశం తిండి తింటూ మా దేశంలో గాలి పీలుస్తూ మా వాళ్ళ శ్రమను దోచుకుంటూ మా మీద పెత్తనం చెలాయించడానికి మీరు ఎవర్రా అని ఎదురు తిరిగిన గొప్ప వ్యక్తిని ప్రస్తుతం యువతకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరిగే అవినీతి అక్రమాలు అన్యాయము జరుగుతుంది కాబట్టి మంచి విద్యను అందుకొని ఉయ్యాలవాడ నరసింహారెడ్డిలాగే ధైర్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నరసింహారెడ్డి డైలాగ్స్ ను అందరూ నేర్చుకుని ధర్మం కోసం ఈ దేశం కోసం పాటుపడే శక్తి సామర్థ్యాలను అలవర్చుకొని ముందుకు నడుస్తూ పేరు ప్రఖ్యాతులతో మన ప్రాంతంలో విద్యార్థుల యొక్క నడవడికను అందరికీ ఆదర్శంగా ఉండే విధంగా ఉపాధ్యాయులు తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి మిత్రమండలి క్లబ్ గిద్దలూరు ప్రెసిడెంట్ శివపురం హరికృష్ణ శ్రీ వీరబ్రహ్మేంద్ర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె పి పెద్ద గురవయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొహెడ పండ్ల మార్కెట్ మరో చోటుకు తరలింపు.. 239 ఎకరాలు కేటాయింపు

హైదరాబాద్ :శివారు కొహెడలో ప్రభుత్వం అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తోన్న ఫ్రూట్ మార్కెట్ను మరో చోటుకి తరలిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ కోసం 199 ఎకరాలు కేటాయించగా.. అది సరిపోవటం లేదని మార్కెటింగ్ శాఖ అధికారులు సర్కార్ను విన్నవించారు. దీంతో పక్కనే 239 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి అక్కడకు షిఫ్ట్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.హైదరాబాద్ శివారు కొహెడలో ఆసియాలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ నిర్మించేందుకు సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ మార్కెట్ నిర్మించ తలపెట్టారు. అయితే కొహెడ పండ్ల మార్కెట్ ప్రతిపాదిత స్థలాన్ని మార్చాలని తెలంగాణ ప్రభుత్వం డిసైడ్ అయింది. గత ప్రభుత్వం కేటాయించిన స్థలం సరిపోకపోవడం దానికితోడు భూసేకరణ, రవాణా కష్టసాధ్యమని భావించిన సర్కార్ తాజాగా ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు వద్ద 239 ఎకరాలను కేటాయించింది.199 ఎకరాల్లో పండ్ల మార్కెట్ నిర్మించాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 177 ఎకరాల భూమిని మార్కెట్ కోసం కేటాయించింది. ఈ భూమి సరిపోదని.. మరికొంత భూమి కావాలని మార్కెటింగ్శాఖ అధికారులు విన్నవించాయి. ప్రభుత్వం ఈ విషయమై రెవెన్యూశాఖను సంప్రదించగా.. ఇప్పటికే కేటాయించిన 177 ఎకరాలకు ఒకవైపు 20 ఎకరాల మేరకు వక్ఫ్భూమి, 10 ఎకరాల ట్రస్టు భూమి ఉందని తెలిపింది. అక్కడ ప్రస్తుతం అదనపు భూసేకరణ సాధ్యం కాదని అధికారులు వెల్లడించారు. దానికి ప్రత్యామ్నాయంగా రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ 167లోని 239 ఎకరాలను కేటాయింపుల కోసం సూచించారు. తాజాగా సర్కార్ దీనికి ఆమోద ముద్ర వేసింది. కొహెడలో గతంలో కేటాయించిన స్థలంలో కాకుండా.. పక్కనే ఉన్న 167 సర్వే నంబర్లోని 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మించనున్నారు. ప్రస్తుతం గృహనిర్మాణశాఖ అధీనంలో ఉన్న స్థలాన్ని త్వరలోనే మార్కెటింగ్ శాఖకు బదిలీ చేయనున్నారు.కాగా, పండ్ల మార్కెట్ గతంలో హైదరాబాద్లోని కొత్తపేట గడ్డిఅన్నారం ప్రాంతంలో ఉండేది. 1986లో దాదాపు 22 ఎకరాల విస్తీర్ణంలో ఈ మార్కెట్ ఏర్పాటు చేశారు. అయితే నగరం వేగంగా విస్తరించడం, మార్కెట్ చుట్టూ జనావాసాలు పెరిగిపోయి ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. దీంతో కొత్తపేట మార్కెట్ను కొహెడకు తరలించే ప్రక్రియ 2021లో చేపట్టారు. అదే ఏడాది కొత్తపేట మార్కెట్ను మూసివేసి.. తాత్కాలికంగా బాటసింగారం లాజిస్టిక్ పార్కుకు మార్చారు. కొహెడలో శాశ్వత నిర్మాణాలు పూర్తయ్యే వరకు అక్కడి నుంచే మార్కెట్ కార్యకలాపాలు సాగుతున్నాయి.కొహెడ మార్కెట్ను ఫ్రాన్స్లోని రంగిస్ మార్కెట్ తరహాలో దీనిని డిజైన్ చేస్తున్నారు. కోల్డ్ స్టోరేజీలు, ఎగుమతి ప్రాసెసింగ్ యూనిట్లు, భారీ పార్కింగ్ స్థలాలు, రైతులకు బస చేసేందుకు సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉండటం వల్ల రవాణా సౌలభ్యం చాలా సులభం కానుంది. ఇక కొత్తపేట మార్కెట్ స్థలంలో ప్రభుత్వం మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (౦×మీా) నిర్మిస్తోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం హాస్పిటల్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

# నూతన ఆర్డీవో గా పి.ప్రభాకర్



రాయల్ జర్నలిజం ( మార్కాపు రం)ఫిబ్రవరి 25 :మార్కాపురం నూతన జిల్లా కేంద్రం ఆర్డీవో గా పెంచల ప్రభాకర్ రావు నియమితుల య్యారు.ఈయన గుంటూరు జిల్లా నుండి ఇక్కడికి బదిలీపై రానున్నారు. ఇప్పటివ రకు మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ గా పని చేసిన మాదాల శివరామిరెడ్డి తిరిగి శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్డిసి) గా వెళ్లనున్నారు.ఆర్డీవో గా నియమితులైన స్వీకరించనున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# నేను జనసేన పార్టీలోనే ఉన్నాను, ఉంటాను.. కోర్టులో తీర్పు వచ్చే వరకే: బొలిశెట్టి క్లారిటీ

అమరావతి :కొద్దిరోజులుగా జనసేన పార్టీ సీనియర్ నేత బొలిశెట్టి శ్రీనివాస్ ఎపిసోడ్ హాట్‌టాపిక్ అవుతోంది. బొలిశెట్టి పార్టీ పదవులకు రాజీనామా చేసినట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఆయన పార్టీని వీడినట్లు ప్రచారం చేస్తున్నారు. తాజాగా ఈ అంశంపై బొలిశెట్టి మరోసారి వివరణ ఇచ్చారు. తాను జనసేన పార్టీలోనే ఉన్నానని తేల్చి చెప్పారు. ఇకపై కూడా ఉంటాను అన్నారు.జనసేన పార్టీ సీనియర్ నేత బొలిశెట్టి సత్యనారాయణ ఎపిసోడ్ మరోసారి హాట్‌టాపిక్ అయ్యింది. ఆయన ఇటీవల జనసేన పార్టీలో పదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన పార్టీని వీడారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తాజాగా బొలిశెట్టి సత్యనారాయణ రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనపై తన అభిప్రాయాన్ని చెప్పారు. ఈ అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని.. బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మరణాలకు అసలు కారణం పాలా లేక




నీళ్లా అంటూ ప్రశ్నించారు. నిజానిజాలు నిష్పక్షపాతంగా తేలాలి అన్నారు. కాలుష్యం విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కఠినంగా వ్యవహరించాలన్నారు.అయితే బొలిశెట్టి సత్యనారాయణ చేసిన ట్వీట్‌కు ఓ నెటిజన్ స్పందించారు. 'ఇతను ఝఋఝుంవఋఝ జ్ఝుతీఎ ఎవఎఎవతీంష్ట్రఱజూ ఖఱఅఎవశ్రీ చేసి ప్రశ్నించడం చాలా బాగుంది. ఖశ్రీఱఅ౧ూశీఱఙ : పరీక్ష ఫలితాలు రాకుండా పాలు అని ఎవషఱఎవ అవ్వడం చాలా తప్పు. ఎష్ట్రవ షశీతీర్ ష్ట్రఱఅస్త్ర ఱఅ్ ష్ట్రవ శ్రీఖర్ ఎవష్ఖుఎవ ఱం ఎవషశ్రీఖతీఱఅస్త్ర షశీఎజూవఅయ్ఱశీఅ అఎఎవఎఱఖ్వశ్రీఎ ఒఙ్ష్ట్రశీబ్ స్త్రవ్ఱఅస్త్ర ఖ షశీఅషశ్రీబంఱశీఅ శీఅ 'ష్ట్రవ ఱఅషఱఎవత్' అంటూ రిప్లై ఇచ్చారు. ఆ నెటిజన్ ఇచ్చిన రిప్లైపై బొలిశెట్టి సత్యనారాయణ కూడా స్పందించారు. 'నేను జనసేన పార్టీలోనే ఉన్నాను ఉంటాను. రాజీనామా కేవలం పదవులకు మాత్రమే అది కూడా కోర్టులో ప్రభుత్వంపై వేసిన కాలుష్యం కేసుపై తీర్పు వచ్చే వరకూ' అంటూ క్లారిటీ ఇచ్చారు.బొలిశెట్టి గతంలో కూడా తాను జనసేన పార్టీకి రాజీనామా చేయలేదని క్లియర్‌గా చెప్పారు.. తాను పదవుల నుంచి మాత్రమే తప్పుకుంటున్నట్లు తెలిపారు. 'నేను ఒక సిద్ధాంతం కోసం కేవలం పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేశాను. దానిని కొందరు స్వార్ధంతో తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఎప్పటికి జనసేన సిద్ధాంతాలకు కట్టుబడే ఉంటాను ఎందుకంటే నాకు పదవులు కాదు, రాజ్యాంగ విలువలతో కూడిన సమాజమే ముఖ్యం.. ప్రజల కోసం.. చమననుడిబిమననది కోసం నిరంతరం ప్రజల తరపున పర్యావరణ పరిరక్షణ కోసం రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం ఒక జన సైనికుడిలా పనిచేస్తా. రాజ్యాంగ ఉల్లంఘనలు ఎవరు చేసినా తప్పకుండా ప్రజల సహకారంతో ఎదిరిస్తా' అంటూ ట్వీట్ చేశారు. అయినా సరే కొందరు తాను పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రచారం చేయడం సరికాదంటున్నారు బొలిశెట్టి సత్యనారాయణ.బొలిశెట్టి గత ప్రభుత్వ హయాంలో పర్యావరణానికి సంబంధించి హైకోర్టులో ఓ పిటిషన్ వేశారు. అయితే ఈ పిటిషన్‌పై ప్రస్తుతం విచారణ జరుగుతోంది.. ఆశాఖకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలో బొలిశెట్టి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉండటం సరికాదని ఆ పదవికి మాత్రమే రాజీనామా చేశారు.

# పునర్వికకు పునర్జన్మ.. అవసరమైన డబ్బులు వచ్చేశాయ్.. సోషల్ మీడియా పవర్



అమరావతి :చిన్నారి పునర్విక ప్రాణాలను కాపాడేందుకు మానవత్వం వెల్లివిరిసింది. తెలుగు రాష్ట్రాలు ఒక్కటై చేసిన ప్రయత్నం విజయవంతమైంది. సోషల్ మీడియా వేదికగా చేసిన ఫండ్ రైజింగ్ కూడా సక్సెస్ అయ్యింది. చిన్నారి ట్రీట్మెంట్‌కు అవసరమైన డబ్బులు సమకూరినట్లు పునర్విక తండ్రి సురేష్‌కుమార్ తెలిపారు. ఇక ఎవరూ డబ్బులు కలెక్ట్ చేయొద్దని కోరారు. ప్రస్తుతం పాప ఆస్పత్రిలో ఉందని.. నాలుగైదు రోజుల్లో మొత్తం అప్డేట్ ఇస్తానని చెప్పుకొచ్చారు.( సేవ్ పునర్విక ) తెలుగు రాష్ట్రాల్లో కొద్దిరోజులుగా ఈ నినాదం మార్మోగింది.. సోషల్ మీడియా వేదికగా హోరెత్తింది. రెండు రాష్ట్రాల్లో ప్రజలు 11 నెలల చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు ముందుకొచ్చారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో ఓ మహాయజ్ఞంలా సాగిన ఈ క్యాంపెయిన్ సక్సెస్ అయ్యింది. రూపాయి, రూపాయి కలిపి అసాధ్యం అనుకున్నది సుసాధ్యం చేశారు. పాప ట్రీట్మెంట్‌కు అవసరమైన డబ్బుల్ని ఎట్టకేలకు కూడగట్టారు.. అందరూ కలిసి ట్రీట్మెంట్‌కు అవసరమైన డబ్బుల్ని సేకరించారు. చిన్నారి పునర్వికకు పునర్జన్మను ప్రసాదించారు. పునర్విక ట్రీట్మెంట్‌కు అవసరమైన డబ్బులు సమకూరాయని పాప తండ్రి సురేష్‌కుమార్ ఓ వీడియోను విడుదల చేశారు. ఇకపై ఎవరూ డబ్బులు ఇవ్వొద్దని.. ఫండింగ్‌ను ఆపేయాలని.. ఎవరూ డబ్బులు డొనేట్ చేయొద్దని కోరారు. తన బిడ్డ ట్రీట్మెంట్ కోసం సాయం చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. తన కూతురి ట్రీట్మెంట్‌కు అవసరమైన డబ్బుల కంటే ఎక్కువగానే సేకరించారని.. మిగిలిన డబ్బుల్ని ఎవరైనా పిల్లలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతుంటే.. వారికి సాయం చేస్తానని, తాను రూపాయి కూడా తీసుకోనని సురేష్ ప్రకటించారు. ప్రభుత్వం నుంచి కూడా కొంత సాయం అందిందని.. పాప ప్రస్తుతం ఆస్పత్రిలో ఉందని తెలిపారు. నాలుగైదు రోజుల్లో పాపం ఆరోగ్యం గురించి, ట్రీట్మెంట్‌పై అప్డేట్ ఇస్తానన్నారు. వాస్తవానికి పాపకు అవసరమైన ఇంజెక్షన్ రూ.16 కోట్లు కాకుండా రూ.10 కోట్లలోపే ఖర్చయ్యేలా ఉందన్నారు. ఈ అంశాలపై త్వరలోనే పూర్తి వివరాలు చెబుతానన్నారు పాప తండ్రి సురేష్‌కుమార్. ఇంకా కొంతమంది దగ్గర వసూలు చేసిన డబ్బులు ఉన్నాయని.. వాటిపై కూడా త్వరలోనే అప్డేట్ ఇస్తామంటున్నారు.సోషల్ మీడియా వేదికగా కంటెంట్ క్రియేటర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు పాప కోసం క్రౌడ్ ఫండింగ్ మొదలు పెట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజల దగ్గరకు వెళ్లి పాప పరిస్థితిని వివరించి.. డబ్బులు సేకరించారు. ముఖ్యంగా ట్రావెల్ విత్ జగదీష్ అనే ఇన్ఫ్లుయెన్సర్ ఒక్కరే చిన్నారి కోసం ఏకంగా రూ.కోటిన్నరకుపైగా సేకరించారు. మొత్తం డబ్బులు రూ.8కోట్ల 53 లక్షల 29వేల 500 సేకరించారు.. ప్రభుత్వం నుంచి మిగిలిన సాయం అందింది. ఈ డబ్బులు పునర్విక ట్రీట్మెంట్‌కు సరిపోతాయని చెబుతున్నారు. ఓ చిన్నారి ప్రాణం కాపాడటం కోసం ప్రతి తెలుగువాడు ముందుకొచ్చాడు.. ముఖ్యంగా యువత స్పందించడంతో అసాధ్యం అనుకున్నది సాధ్యమైంది.కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన సురేష్ కుమార్, పుష్పావతి దంపతులకు ఇద్దరు పిల్లలు. వారి కుమార్తె పునర్వికశ్రీకి అరుదైన కోట్లలో ఒకరికి వచ్చే ఎస్ఎమ్ఏ టైప్ 1 (SMA Type-1) వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఈ వ్యాధికి సంబంధించి ట్రీట్మెంట్ కోసం ఇంజెక్షన్ రూ.16 కోట్లు అవుతుందని చెప్పారు. పేద కుటుంబానికి చెందిన సురేష్‌కుమార్ అంత డబ్బులు ఖర్చు చేయలేని పరిస్థితి ఉంది. వెంటనే ప్రభుత్వాన్ని, అధికారుల్ని కలిసి సాయం చేయమని కోరారు. ఆ తర్వాత ఈ విషయం తెలిసి సోషల్ మీడియాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన కంటెంట్ క్రియేటర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు రంగంలోకి దిగారు. చిన్నారి ప్రాణాలు కాపాడాలంటూ క్యాంపెయిన్ మొదలు పెట్టారు. విరాళాలు సేకరించి చిన్నారికి అవసరమైన డబ్బుల్ని సమకూర్చారు.

# ఫ్రీహోల్డ్ భూములున్నవారికి గుడ్ న్యూస్.. 7.85 లక్షల ఎకరాల క్రయవిక్రయాలకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్!

అమరావతి :ఏపీలో ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించింది. ఈ మేరకు నేడే, రేపో ఉత్తర్వులు కూడా వచ్చే అవకాశం ఉ:ది. మిగిలిన భూములకు సంబంధించి త్వరలోనే సమావేశమై చర్చించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. త్వరలోనే ఈ ఫ్రీహోల్డ్ భూముల అంశంపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. భూముల సమస్యలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ అమరావతిలోన సచివాలయంలో సమావేశమైంది.. ప్రధానంగా ఫ్రీహోల్డ్ భూములు, 22ఏ, ఈనాం భూముల సమస్యపై చర్చించింది. ఫ్రీహోల్డ్ భూముల అంశంపై సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13.59 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయగా.. వీటిలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించాలనే నిర్ణయానికి వచ్చారు. మిగిలిన 5.74 లక్షల ఎకరాలపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని తీర్మానం చేశారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయంతో.. లక్షలమంది రైతులకు ఊరట దక్కింది. ఈ భూముల రిజిస్ట్రేషన్లకు నిబంధనలకు అనుగుణంగా అనుమతించాలని నిర్ణయించారు. ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల చేసే అవకాశం ఉందంటున్నారు.2023లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది.. పేదలకు ఇచ్చిన వ్యవసాయ భూముల్ని 20 ఏళ్లు దాటిన తర్వాత విక్రయించొచ్చని ఫ్రీహోల్డ్ ఆదేశాలు ఇచ్చింది. అయితే గత ప్రబుత్వ హయాంలో భారీగా అక్రమాలు జరిగాయని.. కొంతమంది తక్కువ ధరకు పేదల నుంచి భూముల్ని కొనుగోలు చేసి.. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాత ఫ్రీహోల్డ్‌గా మార్చుకునే ఆరోపణలు వచ్చాయి.నిబంధనలకు విరుద్ధంగా లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్‌గా మార్చినట్లు ప్రభుత్వానికి నివేదికలు చేరాయి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ భూముల అంశంపై విచారణ చేయించి.. భారీగా భూముల్ని ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది.ఏపీ ప్రభుత్వం 2025 ఆగస్టు 10న ఈ భూముల రిజిస్ట్రేషన్లను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆదేశాలను పొడిగించింది. తాజాగా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం మేరకు 7.85 లక్షల ఎకరాల రిజిస్ట్రేషన్‌కు అనుమతించారు. ఏపీ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత కలెక్టర్లు,



రిజిస్ట్రార్లకు ఆదేశాలు రానున్నాయి. మొత్తానికి ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రైతులకు ఊరట దక్కింది. మిగిలిన ఫ్రీహోల్డ్ భూములపై కూడా త్వరలోనే చర్చించి ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందంటున్నారు.

# డబ్బున్నవాళ్లు సొంతంగా సెక్యూరిటీ పెట్టుకోండి.. వైసీపీ మాజీ ఎమ్మెల్యేకు సుప్రీంకోర్టు సూచన



అమరావతి :వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. భద్రత కల్పించాలంటూ కాటసాని దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. ప్రాణహాని ఉంది అనుకుంటే ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా కూడా భద్రత కల్పించుకోవచ్చు అని వ్యాఖ్యానించింది. భద్రతను కల్పించే అంశంలో పోలీసులకు కొన్ని విధివిధానాలు ఉంటాయని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. రాష్ట్ర ప్రభుత్వం తనకు 2o2 భద్రతను తొలగించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి ధర్మాసనం విచారణ చేసింది. కాటసాని కుటుంబంలో ఆరుగుర్ని హత్య చేశారని.. ఈ విషయాన్ని పట్టించు కోకుండా ప్రభుత్వం భద్రతను తొలగించిందని లాయర్ వాదనలు వినిపించారు. కాటసాని ప్రత్యర్థులకు భద్రత కల్పించారని కోర్టుకు వివరించారు. పోలీసులు రాంభూపాల్ రెడ్డి ప్రాణాలకు ముప్పు ఉందని చెప్పి హౌస్ అరెస్ట్ చేశారని.. అందుకే రక్షణ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రభుత్వం నుంచి భద్రత కల్పిస్తే ఆ ఖర్చులను పిటిషనరే భరిస్తారన్నారు.పోలీసులతో పోలిస్తే ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు సమర్థవంతంగా భద్రతను కల్పిస్తున్నాయని.. ఆర్థికపరంగా శక్తివంతులు కాబట్టి భద్రత కోసం డబ్బుల్ని ఉపయోగించుకోండి అంటూ వ్యాఖ్యానించారు. ప్రత్యర్థులకు భద్రత ఇచ్చారనే బాధ తప్ప ఇంకేమి లేదని.. ప్రత్యర్థులు నాలుక కోస్తాననే పదాలను కొన్ని రాష్ట్రాల్లో సాధారణంగా వాడుతుంటారన్నారు. భద్రత అనేది ముప్పును బట్టి కల్పిస్తారని.. పాలసీ మ్యాటర్ కాదన్నారు. 'ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, ప్రాణాలు రక్షించడం ప్రభుత్వ బాధ్యత.. ఈ విషయంలో ఎవరైనా ఒకటే. ఒకరికి ముప్పు తలపెట్టకుంటే.. మనకు ఎవరూ ముప్పు కారు కదా. పైన పేర్కొన్నప్పుడు ప్రభుత్వం సెక్యూరిటీని ఇస్తే పిటిషనర్ డబ్బులు ఖర్చు పెట్టుకుంటానన్నారు. అలాంటప్పుడు ప్రభుత్వ ధనాన్ని ఎందుకు ఖర్చు పెట్టాలి. సొంత డబ్బులతో ప్రైవేట్ సెక్యూరిటీని పెట్టుకోవడానికి అడ్డంకి ఏంటి' అని ప్రశ్నించారు.ఇటీవల మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ రోజు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వెళితే హింసను ప్రేరేపిస్తారనే పోలీసులు అలా చేశారని ధర్మాసనం గుర్తు చేసింది. కాటసాని గత ఎన్నికల్లో ఓడిపోయారని.. గెలిచి ఉంటే భద్రత వచ్చేది అని వ్యాఖ్యానించింది. రాజకీయ పార్టీలో సభ్యత్వం తీసుకుని.. ప్రతిపక్ష పార్టీలో సభ్యుడినని భద్రత కావాలని కోరే అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నిఘా సంస్థలు నేతలకు ముప్పు ఉంటే సమాచారం ఇస్తాయని.. అప్పుడు ఆ సమాచారాన్ని బట్టి భద్రతను కల్పించేందుకు విధివిధానాలు స్పష్టంగా ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాష్ట్ర పోలీస్ యంత్రాంగం అవసరాన్ని బట్టి నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ ఉంటుందని తెలిపింది. మొత్తం మీద సుప్రీం కోర్టు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి భద్రత కల్పించే అంశంలో వాదనల్ని తోసిపుచ్చింది.. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ముగించింది.

# 'వైసీపీలోకి రానివ్వను, గేటు దగ్గర చెప్పుతో కొడతా'.. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

అమరావతి :కష్టకాలంలో పార్టీని వీడిన నేతలకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వార్నింగ్ ఇచ్చారు. వెన్నుపోటు పొడిచి పార్టీని వీడి.. తిరిగి పార్టీలోకి వస్తానంటే ఊరుకునేది లేదన్నారు. గేటు దగ్గరే చెప్పుతో కొడతా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీ కార్యకర్తలు, నేతలకు న్యాయం చేస్తానన్నారు. కష్ట కాలంలో తనకు అండగా నిలిచిన కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు కేతిరెడ్డి.పార్టీ నుంచి వెళ్లి తిరిగొస్తామంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లబ్ధి పొంది.. ఎన్నికల్లో పార్టీ ఓడిపోగానే పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీలు మారిన వారిని క్షమించేది లేదన్నారు. శత్రువునైనా పార్టీలోకి రానిస్తానేమో కానీ.. వేరే పార్టీలోకి వెళ్లి మళ్లీ తిరిగి వస్తామంటే రానివ్వనని తేల్చి చెప్పారు. అలాంటి వారు మళ్లీ పార్టీలోకి వస్తానంటే గేటు దగ్గరే చెప్పుతో కొడతా.. క్యారెక్టర్ లేని వాళ్లను, అర్హత లేని వాళ్లను రానివ్వను అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. బంధువులం, స్నేహం అంటూ మళ్లీ పార్టీలోకి రావాలని ప్రయత్నం చేసినా ఎంట్రీ ఉండదన్నారు. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వైఎస్సార్‌సీపీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు




చేశారు.వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే ముఖ్యమని.. జగనన్న ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే కార్యకర్తలకే ప్రాధాన్యం ఇస్తామన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని నేతలు, కార్యకర్తలకు సూచించారు. ధర్మవరంలో ఏకంగా 15వేలకుమందికిపైగా పార్టీ పదవులు ఇచ్చామని.. రాష్ట్రంలో మొదటిసారి ఇంతమందికి బాధ్యతలు అప్పగించామన్నారు. గత 20 ఏళ్లుగా ఓడినా, గెలిచినా తనకు అండగా నిలిచిన ప్రజలు, కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడిన నేతలు, కార్యకర్తల్ని కచ్చితంగా ఆదుకుంటానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కలిసి పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరిగిందని.. కానీ చంద్రబాబు ప్రభుత్వంలో టీడీపీ నేతలు, కార్యకర్తలకే లబ్ధి జరుగుతోందన్నారు.తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు పెద్ద తప్పు చేశారని.. జంతు కొవ్వు, రసాయనాల పేరుతో విష ప్రచారం చేశారన్నారు కేతిరెడ్డి. రాజకీయాలకు వెంకటేశ్వరస్వామిని వాడుకున్నారని.. అప్పటి నుంచే చంద్రబాబు పతనం ప్రారంభమైందన్నారు. చంద్రబాబు హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేశారని.. తిరుమల లడ్డూ ప్రసాదానికి హెరిటేజ్ డైరీ నుంచి మాత్రమే నెయ్యి విక్రయించేలా కుట్రలు చేస్తున్నారన్నారు. సీబీఐ సిట్ కూడా తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని చెప్పిందన్నారు.

# ఖరీదైన ఐవీఎఫ్ గాంధీ ఆస్పత్రిలో ఉచితం.. బిడ్డకు జన్మనిచ్చిన మహిళ, పేదలకు నిజంగా వరం

హైదరాబాద్: గాంధీ ఆస్పత్రి వైద్యులు అద్భుతం చేశారు. ఖరీదైన ఐవీఎఫ్ చికిత్సను ఉచితంగా అందించి మహిళకు మాతృప్రేమ దక్కేలా చేశారు. సంతానలేమితో బాధపడుతున్న ఓ మహిళ ఆసుపత్రిలో ఐవీఎఫ్ చికిత్స తీసుకొని పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటంతో డాక్టర్లు ఇవాళ డిశ్చార్జ్ చేశారు. కాగా, ప్రైవేటులో ఈ చికిత్సకు లక్షల్లో ఖర్చువుపతుండగా.. గాంధీలో ఉచితంగా అందిస్తున్నారు.ప్రస్తుతం చాలా మంది సంతానలేమితో బాధపడుతున్నారు. మారుతున్న జీవనశైలి, భార్య, భర్తల్లో శరీరాక లోపాల కారణంగా పిల్లలు పుట్టడం లేదు. దీంతో చాలా మంది కనిపించిన దేవుడినల్లా మట్నుక్కటంతో పాటు.. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అయినా ఫలితం లేకుండా పోవటంతో ఐవీఎఫ్ వంటి అత్యాధునిక పద్దతుల్లో బిడ్డల్ని కనేందుకు సిద్ధమవుతున్నారు. అయితే డబ్బున్న వారు సంతాన సాఫల్య కేంద్రాలకు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నా.. సామాన్యులకు మాత్రం ఐవీఎఫ్ అందని ద్రాక్షే అని చెప్పాలి. లక్షల ఖర్చుతో కూడుకున్న చికిత్స కావటంతో పేదలకు భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలోనే రెండేళ్ల క్రితం ప్రభుత్వం తీపి కబురు చెబుతూ.. పేదలకు వరంగా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ చికిత్సను ఉచితంగా ప్రారంభించారు.తాజాగా గాంధీ వైద్యులు అద్భుతం సృష్టించారు. ఐవీఎఫ్ చికిత్సను అందించి.. ఒక మహిళ పండంటి బిడ్డకు జన్మనిచ్చేలా చేసి సరికొత్త చరిత్ర సృష్టించారు. ప్రైవేట్ ఫెర్టిలిటీ సెంటర్లలో ఐవీఎఫ్ చికిత్స కోసం రూ. 3 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు ఖర్చు చేస్తుండగా.. గాంధీ ఆసుపత్రిలో మాత్రం ఉచితంగా చికిత్స అందించి మహిళ గర్భం దాల్చేలా చేశారు. సంతాన సమస్యతో బాధపడుతున్న సదరు మహిళకు గాంధీ వైద్యులు నిశితంగా పరీక్షలు నిర్వహించి.. ఐవీఎఫ్ పద్ధతిలో చికిత్స ప్రారంభించారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో గర్భం దాల్చిన ఆమెకు.. తాజాగా గాంధీ డాక్టర్ల బృందం విజయవంతంగా ప్రసవం చేసింది. తల్లి, బిడ్డ ఇద్దరూ పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అన్ని పరీక్షల అనంతరం ఆరోగ్యంగా ఉన్న తల్లి, బిడ్డను ఇవాళ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.సంతానలేమితో బాధపడుతున్న నిరుపేద దంపతులకు ఇదొక వరమని గాంధీ డాక్టర్లు చెబుతున్నారు. లక్షల రూపాయలు వెచ్చించలేని వారు గాంధీ ఆసుపత్రిలో ఈ ఉచిత చికిత్సను ఉపయోగించుకోవాలని చెబుతున్నారు. వైద్య రంగంలో ప్రభుత్వ ఆసుపత్రులు కూడా మైలురాళ్లను అధిగమిస్తున్నాయని చెబుతున్నారు. సర్కార్ దవఖానాల్లోనూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందనడానికి ఈ ఘటనే నిదర్శనమని అంటున్నారు. కాగా, ఐవీఎఫ్ చికిత్సను విజయవంతగా చేసిన గాంధీ హాస్పిటల్ గైనకాలజీ విభాగం, ఐవీఎఫ్ నిపుణులనపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి.

# ఏపీలో దివ్యాంగులకు ఉచిత బస్సు పథకం..
## ఈ ఐదు బస్సుల్లో ఫ్రీ.. పూర్తి వివరాలివే



అమరావతి :ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పలు సంస్థలకు భూముల కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అయితే ఏపీ కేబినెట్‌లో దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయనున్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనుమతిస్తున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, పలు సంస్థలకు భూకేటాయింపులు, రాయితీలకు ఆమోదం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో 40శాతం, అంతకంటే ఎక్కు వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుంది.దివ్యాంగులకు కూడా ప్రస్తుతం స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తున్న ఐదు రకాల బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తారు. దివ్యాంగులకు పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం ఉంటుంది. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం 50 శాతం రాయితీ ఇస్తున్న సంగతి తెలిసిందే.. ఇకపై దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తోంది ప్రభుత్వం. అయితే ఇప్పటికే సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తున్నారు. అయితే దివ్యాంగులకు స్త్రీశక్తి పథకం వర్తించని నాన్‌స్టాప్, అంతరాష్ట్ర, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్ బస్సుల్లో ఇస్తున్న 50 శాతం రాయితీ అలాగే కొనసాగుతుందని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో దివ్యాంగుల ఉచిత బస్సు పథకానికి ఇంద్రధనస్సు పేరును ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించిన సంగతి తెలిసిందే.ఏపీ కేబినెట్‌లో పలు సంస్థలకు స్థలాలను కేటాయించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో నమోదు చేసిన కొన్ని కేసుల్ని ఉపసంహరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పర్యావరణం, అటవీ, శాస్త్ర, సాంకేతికశాఖ పేరు 'పర్యావరణం అటవీశాఖ'గా మార్చారు. అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్నుల (సవరణ) బిల్లు-2026ను ప్రవేశపెట్టడానికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణి అభయారణ్య సరిహద్దుల్ని క్రమబద్ధీకరణకు సంబంధించి ఆమోదం తెలిపారు. వీటితో పాటుగా మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది ఏపీ కేబినెట్.మరోవైపు 'శ్రీకాకుళంలో డయేరియా అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. జిల్లా అధికారులతో కూడా మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. శ్రీకాకుళం నగరంలో రోడ్ రిపేర్ పనుల కారణంగా మంచినీటి పైపు లైన్లు దెబ్బతిని డయేరియా వ్యాపించిందని అధికారులు సీఎంకు తెలిపారు. ఈ ఘటనలో మొత్తం 65 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఎనిమిది మంది ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, ప్రస్తుతం వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని అధికారులు తెలిపారు. తాగునీటి కాలుష్యం జరగకుండా క్లోరినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, మురుగునీటి కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి బాధితులకు ధైర్యం చెప్పాలని ఆదేశించారు' అని సీఎంవో ఒక ప్రకటనలో తెలిపింది.

# మేమూ పేపర్లలో చూశాం.. మంత్రి లోకేష్‌పై ఏపీ హైకోర్టు ప్రశంసలు



అమరావతి :ఏపీ విద్యా మంత్రి లోకేశ్ పనితీరును హైకోర్టు ప్రశంసలు కురిపించింది. ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరులోని కేజీబీవీలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై స్పందించిన తీరుపై కితాబిచ్చింది. మంత్రి తక్షణమే స్పందించడంతో.. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా యంత్రాంగమంతా అక్కడికి వెళ్లి విద్యార్థినులను ఆదుకున్నారని గుర్తు చేసింది. అలాగే కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధనాసిబ్బంది జీతాల అంశంతో పాటుగా శాశ్వత ప్రాతిపదికన పోస్టుల భర్తీ చేయడంపై మంత్రి ప్రకటనను తాము చూశామంది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మంత్రి నారా లోకేష్‌పై ప్రశంసలు కురిపించింది. కస్తూర్బా స్కూల్ టీచర్ల జీతం పెంచుతామన్న ప్రకటనపై ప్రశంసించింది. కస్తూర్బా టీచర్ల సమస్యలపై స్పందించి పరిష్కరిస్తున్నారని వ్యాఖ్యానించింది. హాస్టల్‌లో ఎలుకలు కరిచిన ఘటనపై వెంటనే స్పందించారని.. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరులోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై మంత్రి లోకేష్ స్పందించిన తీరుపై హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం ప్రశంసించింది.మంత్రి లోకేష్ స్పందించిన వెంటనే అధికారులు వెళ్లి విద్యార్థులకు అవసరమైన సహాయం అందించారన్నారు. అంతేకాదు కస్తూర్బా స్కూల్స్‌లో బోధన సిబ్బందికి జీతాలు పెంపు, శాశ్వత ప్రాతిపదికన పోస్టుల భర్తీ కోసం కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని తాము న్యూస్‌పేపర్లలో చూశామని హైకోర్టు తెలిపింది. మంత్రి సమస్యలపై వెంటనే స్పందించి పనులు చేస్తుంటే.. కొందరు అధికారులు తీరు మాత్రం నిర్లక్ష్యంగా ఉందని..వీరు తీరుతో ప్రభుత్వానికి, మంత్రికి చెడ్డపేరు వస్తుందని వ్యాఖ్యానించింది.కేజీబీవీల (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు)లో పీజీటీ (పార్ట్‌టైం పీజీ టీచర్లు) సేవల్ని కొనసాగిస్తామని గతంలో ఏపీ హైకోర్టుకు హామీ ఇచ్చారు. అయితే ఆ నిర్ణయాన్ని అమలు చేయకపోవడంతో హైకోర్టు సుమోటోగా కోర్టుధిక్కరణ కింద కేసు విచారణ చేసింది. ఈ క్రమంలో మంత్రి లోకేష్‌పై ప్రశంసలు కురిపించారు. అయితే సర్వశిక్షాభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన తీరును గమనిస్తే.. హైకోర్టు ఆదేశాలు అమలుచేయని దిగువస్థాయి సిబ్బందిని రక్షించేలా ఉందని వ్యాఖ్యానించింది. గత విచారణ సమయంలో, ఆ తర్వాత ఆయన తీరు కోర్టును తప్పుదోవ పట్టించేలా ఉందన్నారు. హైకోర్టు ధర్మాసనం క్రిమినల్ కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేస్తామని హెచ్చరించింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్, ట్రైనింగ్ చర్యలు తీసుకునేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. కోర్టులో తాజాగా వేసిన అఫిడవిట్ విషయంలో సంతృప్తిగా లేమని.. మరోసారి వేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు కోర్టు వాయిదా వేసింది.కేజీబీవీల (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు)లో పీజీటీలు 2023లో హైకోర్టును ఆశ్రయించారు. తమను అన్యాయంగా తొలగించారంటూ పిటిషన్ దాఖలు చేయగా విచారణ జరిగింది. వీరిని ఉద్యోగాల్లో కొనసాగించాలని సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే ఒప్పందం ముగిసిన తర్వాత కూడా వీరిని కొనసాగించే అంశాన్ని పరిశీలించాలని కూడా ఆదేశించింది. సింగిల్ జడ్జి తీర్పును అధికారులు 2024 జనవరిలో హైకోర్టు ధర్మాసనం ముందు అప్పీల్ చేసిన సంగతి తెలిసిందే. అయితే సింగిల్ జడ్జి తీర్పు ప్రకారం హామీని అమలు చేయకపోవడంతో ఏపీ హైకోర్టు సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌పై సుమోటో కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు ఆ విచారణ కొనసాగుతోంది.

# ఇటీవల వదిలేసిన పెద్దపులి మళ్లీ వచ్చిందా.. వీడియోలు వైరల్, సీసీఎఫ్ క్లారిటీ ఇచ్చారు

అమరావతి :తూర్పుగోదావరి జిల్లాలో ఇటీవల పట్టుకున్న పెద్దపులిని ఈ నెల 14న పాపికొండల నేషనల్ పార్కులో వదిలేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ పెద్ద పులి ఆ ప్రాంతంలోనే ఉందని రాజమహేంద్రవరం సీసీఎఫ్ శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో మరోసారి రంపచోడవరం పరిసర ప్రాంతానికి పెద్దపులి తిరిగి వచ్చిందంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. ఈ వీడియో ఈ పులికి సంబంధించినది కాదన్నారు.తూర్పుగోదావరి జిల్లా సంచరించిన పెద్దపులిని అటవీశాఖ అధికారులు బంధించిన సంగతి తెలిసిందే. ఆ పులిని తీసుకెళ్లి విశాఖపట్నం జూలో ఉంచారు.. ఆ పులిని కొద్దిరోజుల తర్వాత తీసుకెళ్లి పాపికొండ నేషనల్ పార్కులో వదిలేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ పెద్దపులి మళ్లీ జనావాసాల్లో తిరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో జనాలు ఆందోళనలో ఉన్నారు.. అయితే పెద్దపులి మళ్లీ సంచరిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంపై అటవీశాఖ అధికారులు స్పందించారు.తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలంలో బంధించిన పెద్దపులి ప్రస్తుతం పాపికొండలు నేషనల్ పార్కులోనే ఉందని రాజమహేంద్రవరం సీసీఎఫ్ శ్రీకాంత్‌నాథ్ రెడ్డి తెలిపారు. పెద్దపులి మళ్లీ జనావాసాల్లోకి రాకుండా అన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పెద్దపులిని టెక్నాలజీ సాయంతో ప్రతి రోజూ పర్యవేక్షణ చేస్తున్నామని.. ట్రాక్ చేస్తున్నట్లు చెప్పారు. పెద్దపులి మళ్లీ రంపచోడవరం దగ్గర సున్నంపాడు ప్రాంతంలో జనావాసాల్లో పెద్దపులి మళ్లీ తిరుగుతున్నట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ చేస్తున్నారన్నారు. ఈ వైరల్ వీడియోలు పెద్దపులికి సంబంధించినవి కావన్నారు.పాపికొండలు నేషనల్ పార్కులో పెద్దపులిని వదిలేసిన సమయంలో.. దానికి వీడియో కాలర్ ఏర్పాటు చేశారు. దాని ద్వారా పెద్దపులిని పర్యవేక్షిస్తున్నట్లు సీసీఎఫ్ తెలిపారు. పెద్దపులి పాపికొండలు నేషనల్ పార్క్‌లోని రెడ్‌జోన్‌లో తిరుగుతోందని .. దానికి ఆహారం కూడా అందుబాటులో ఉంది అన్నారు. ఈ పెద్దపులి ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిందని సీసీఎఫ్ శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఈ పులి ఇప్పటి వరకు మనుషుల మీద దాడి చేయలేదన్నారు. పెద్దపులికి ఎక్స్‌పోజర్ అనే పేరు పెట్టామని.. ఈ పులి ప్రస్తుతం అక్కడ తన కారిడార్‌ను నిర్మించుకుంటోంది అన్నారు. ఈ పెద్దపులి రంపచోడవరం సమీపంలోని అటవీప్రాంతంలో సంచరిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రకచారం జరుగుతోంది. ఈ పులి సోమవారం తమకు కనిపంచిందని కొంతమంది గిరిజనులు చెప్పుకొచ్చారు. దీంతో సీసీఎఫ్ శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి స్పందించి క్లారిటీ ఇచ్చారు. ప్రజలకు ఆందోళన అవసరం లేదన్నారు.తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలంలో రెండు వారాల క్రితం పెద్దపులి సంచరించింది.. దీంతో జనాలు భయపడ్డారు. అయితే ఈ పులిని పట్టుకునేందుకు ప్రయత్నాలు



చేసినా ఫలించలేదు. ఆ తర్వాత పుణె నుంచి టీమ్‌ను పిలిపించి.. మత్తు ఇచ్చి పులిని జాగ్రత్తగా పట్టుకున్నారు. అక్కడి నుంచి పులిని నేరుగా విశాఖపట్నంలోని జూకు తరలించారు.. అక్కడ పులికి అవసరమైన వైద్యసాయం అందించారు. పులి కోలుకున్న తర్వాత తీసుకెళ్లి పాపికొండలు నేషనల్ పార్కులో వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. పులిని అటవీ ప్రాంతంలో వదిలేసే ముందు వీడియో కాలర్‌ను కూడా అమర్చారు. దాని సాయంతో ఎప్పటికప్పుడు పులిని ట్రాక్ చేస్తున్నారు అటవీశాఖ అధికారులు.:

# ఏపీ ప్రజలకు శుభవార్త.. ఇక నుంచి 24/7 పోస్టల్ సేవలు.. 11 నగరాల్లో ప్రారంభం

అమరావతి : తపాలాశాఖ ఏపీ ప్రజలకు సేవల్ని మరింత చేరువయ్యే దిశగా అడుగులు వేసింది. రాష్ట్రంలోని 11 ప్రధాన నగరాల్లో 24 గంటలపాటు స్పీడ్ పోస్ట్, పార్శిల్ బుకింగ్ సేవలను ప్రారంభించింది. అంతేకాదు సబ్ పోస్ట్ ఆఫీసుల పని వేళలను రెండు గంటలు పెంచింది.. మొత్తం మరో 242 పట్టణాల్లో ఈ సేవలు అందుతాయి. ఇఖపై ప్రజలు స్పీడ్ పోస్ట్, పార్శిల్ బుకింగ్‌లను 24 గంటలపాటు చేసుకోవచ్చు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీపికబురు.. ఇకపై 24 గంటల స్పీడ్ పోస్ట్, పార్శిల్ బుకింగ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 11 నగరాల్లో ఈ సేవలు ప్రారంభించారు. రాష్ట్రంలోని 11 ప్రధాన నగరాల్లో 24 గంటలూ స్పీడ్ పోస్ట్, పార్శిల్ బుకింగ్ సౌకర్యాన్ని ప్రారంభించినట్లు తపాలశాక అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సౌకర్యం విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు, గుంతకల్లులలో అందుబాటులోకి వచ్చింది. ఈ సౌకర్యంతో పాటుగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో 242 ప్రధాన పట్టణాల్లో ఉన్న తపాలా కార్యాలయాల్లో పనివేళల్లో మార్పులు చేశారు. ఈ మేరకు



సాధారణ పని వేళలు 1 నుంచి 2 గంటలు పెంచినట్లు అధికారులు తెలిపారు. తపాలాశాఖకు సంబందించి.. ఐటీ 2.0 సాఫ్ట్‌వేర్‌ను జీపీవో, సబ్ పోస్ట్ ఆఫీసులకు అనుసంధానం చేశారు. ఆ తర్వాత పోస్టల్ సేవలు మరింత స్మార్ట్‌గా అందుబాటులోకి వచ్చాయి. తాజాగా 24 గంటల సౌకర్యం కల్పించారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం తొమ్మిది మంది గ్రూప్-1 అధికారుల్ని డిప్యూటీ కలెక్టర్లుగా నియమించారు.. వీరంతా ఇటీవల ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికయ్యారు. అయితే వీరందరిని తాత్కాలిక ప్రాతిపదికన డిప్యూటీ కలెక్టర్లుగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి 72 వారాల పాటూ శిక్షణ ఉంటుంది.. అనంతరం వీరిని జిల్లాల వారీగా విధుల్లో నియమిస్తారు. డిప్యూటీ కలెక్టర్లుగా నియమితులైన వారిలో.. కనపాల రాజా మాధ్యూ, యడసంద్రం సురేశ్, గూడూరు గీతాంజలి, పెనుమెత్స యోగిత సంజన, పెసల ప్రియంవద, భాగం నిఖిలశ్రీ, కె.లక్ష్మీ దీపిక, తొగట ప్రియాంక, సెటకం సాయి ప్రవల్లికలు ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ గనులశాఖ అడిషనల్ డైటరెక్టర్ డబ్ల్యూబీ చంద్రశేఖర్‌కు ప్రమోషన్ దక్కింది. ఈ మేరకు ఆయన్ను డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. చంద్రశేఖర్ కొంతకాలంగా గనులశాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.తాజాగా ఆయనకు పూర్తిస్థాయి ప్రమోషన్ వచ్చింది. అయితే చంద్రశేఖర్ ఈ నెలాఖరులో పదవీవిరమణ చేయనున్నారు. అయితే ఆ తర్వాత కూడా మరికొంత కాలం ఆయన్ను డైరెక్టర్‌గా కొనసాగించే అవకాశం ఉందని కూడా చెబుతున్నారు.

# How Much Cash In Circulation In India? All Time Record Numbers!




Thanks to the digital revolution and the subsequent push that is being given by the government of India, we are witnessing a huge surge in the usage of digital transactions. But that does not mean, the Indian population is moving away from the traditional cash exchange.Cash in circulation across India has grown at a striking pace over the last decade, underlining one clear reality, digital payments may be rising fast, but physical currency still dominates everyday life.In February 2016, just months before demonetisation reshaped the financial landscape, cash circulation stood at ?16.42 lakh crore. By February 2020, that number had climbed significantly to ?24.2 lakh crore, reflecting a steady recovery and growing liquidity in the system.Fast forward to February 2026, and the figure has surged to an estimated ?40 lakh crore, marking an extraordinary expansion in the amount of currency held by the public.This sharp rise comes at a time when digital payments, especially through UPI, have witnessed record breaking growth. Millions of transactions now happen instantly through smartphones, transforming how India pays and gets paid. Yet, the data suggests that cash continues to play a central role in the economy.From small traders and rural markets to household savings and informal transactions, physical currency remains deeply embedded in daily commerce. Convenience, trust, and accessibility keep cash relevant, particularly in areas where digital infrastructure is still evolving. The numbers tell a powerful story. Even in a digital India, cash remains king.

## 'Not Acceptable': CJI Calls Judiciary Corruption Reference in NCERT Book a Calculated Move




Chief Justice of India Surya Kant sharply objected to a Class 8 NCERT textbook chapter referring to "judicial corruption", calling it a "calculated measure" and suggesting a "calculated and deep-rooted" attempt to target the judiciary. The comments came in open court after the issue was flagged by senior lawyers.The Supreme Court expressed worry that young students were being exposed to such material about judges in a school text. CJI Kant stressed that the court would not let anyone question the judiciary's integrity, and warned that those behind the chapter would face legal scrutiny, regardless of position.The matter reached the Bench when Senior Advocates Kapil Sibal and Abhishek Singhvi mentioned the NCERT content. Sibal said the reference to "judicial corruption" in a school book was "very disturbing". Singhvi submitted that the chapter appeared to single out the judiciary, while leaving out corruption among politicians, ministers and bureaucrats.Kapil Sibal told the court, "We are deeply disturbed as the members of this institution to find that the children of Class 8 students are being taught about corruption in the judiciary. It is part of the NCERT. It is entirely scandalous. We have the copies of the book," highlighting the broader concern within the legal community.Responding, CJI Kant said he had already taken suo motu cognisance of the NCERT issue. The CJI stated, "I know how to deal with it. It seems to be a calculated measure." The court signalled that any attempt to malign the institution would be met with firm judicial action.CJI Kant noted that alarm was widespread within the justice system. "Wait for a day. This is definitely concerning the entire institution. The bar and the bench are perturbed. Every stakeholder in the system is really perturbed, I am receiving lot of calls and messages. There are judges of High Courts who are perturbed," CJI Kant said, adding, "Whosoever high it may be, the law will take its course. I know how to deal with it."The Chief Justice hinted at deeper concerns about the intent behind the NCERT judicial corruption chapter, remarking, "It seems to be a very calculated and deep-rooted measure to…we don't want to say anything more…I am aware and I have done my duty," indicating that further steps would follow within the legal framework.

## Tirumala Laddu Issue @ Assembly: Breaking Points



The Tirumala laddu issue has started to grab all the attention in the Telugu states these days. The situation has reached such a critical point that this has now come to discussion at the Andhra Pradesh assembly now.Chief minister Chandrababu Naidu on Tuesday made serious allegations in the Assembly regarding the preparation of the sacred laddu prasadam at the Tirupati temple.He claimed that during the previous government led by YSR Congress Party, nearly 60 lakh kilograms of adulterated ghee was allegedly used in the making of more than 20 crore laddus offered to devotees.Naidu stated that organised syndicates were involved in the supply of the adulterated ghee. He described the issue as not merely administrative negligence but a grave act that hurt the religious sentiments of millions of devotees.According to him, compromising the purity of the prasadam amounts to sacrilege, especially when it is associated with Lord Venkateswara Swamy at Tirupati, one of the most revered pilgrimage sites in the country.Participating in a short discussion in the Assembly on the alleged sacrilege of the holy laddu prasadam, Naidu further claimed that there appeared to be a larger conspiracy behind the adulterated ghee supply.He assured that the matter would be thoroughly investigated and that strict action would be taken against those responsible. The Chief Minister emphasized that protecting the sanctity of temple traditions and restoring public trust would be the government's top priority.

## Gen Z's New Trend: Saying No to Alcohol



In recent years, a big change can be seen in the lifestyle of Gen Z. Unlike older generations, many young people today are choosing to stay away from alcohol. Studies and surveys show that nearly 87 percent of Gen Z prefers not to drink alcohol. This trend is surprising to many, but it clearly shows how this generation thinks differently.One major reason Gen Z avoids alcohol is health awareness. Young people today know more about how alcohol affects the body. They understand that drinking can cause problems like liver damage, poor sleep, weight gain, and low energy. Instead of harming their bodies, they prefer to stay fit and active. Many Gen Z youngsters focus on exercise, yoga, sports and a balanced diet.Mental health is another strong reason. Gen Z openly talks about stress, anxiety, and emotional well-being. They believe alcohol does not solve mental problems and can even make them worse. While alcohol may give short-term relief, it often leads to more stress later. Gen Z values a clear mind and emotional balance, so they choose to stay sober.Money also plays an important role. Alcohol is expensive, and Gen Z is careful about spending. They prefer to save money or spend it on travel, fitness, education, or hobbies. For them, alcohol feels like an unnecessary expense.Social media influence is also a key factor. Today, everything can be recorded and shared online. Gen Z is aware that one wrong moment can damage their image. To avoid embarrassment or negative attention, many choose not to drink at all.Another interesting change is the rise of mocktails and zero-alcohol drinks. Gen Z still enjoys social gatherings but without alcohol. Mocktails allow them to have fun without health risks. This shows that they are not avoiding social life, but simply making smarter choices.Whatever Gen Z is creating a new culture. They prefer clarity over hangovers, health over habits, and peace over pressure. Their decision to say no to alcohol reflects maturity and responsibility. This shift may inspire future generations to adopt a healthier and more balanced lifestyle.


రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM

# Thalapathy Vijay's TVK To Win 180 Seats? What's Happening?



It is already known that Tamil superstar Thalapathy Vijay is currently active in politics, and he is looking to take Tamil Nadu by a storm with his TVK party. Tamilaga Vettri Kazhagam, the political party launched by actor-turned-politician Thalapathy Vijay, continues to dominate conversations ahead of the 2026 Tamil Nadu Legislative Assembly election.Social media posts and have been circulating this week claiming that TVK will win between 175 and 180 of the 234 seats, quoting close party leader Bussy Anand making the prediction. Anand is a close friend of Vijay and he has a tall prediction on the coming elections.These posts have gained traction among supporters and followers online, though major news outlets have not independently verified this exact seat estimate from a formal TVK press statement.TVK has been actively preparing for the election campaign. Recently the party formalised its organisational structure by appointing a team of election observers under senior leaders like N Anand and K A Sengottaiyan to oversee poll work across Tamil Nadu and neighbouring Puducherry.The party is also debating whether Vijay should personally contest a seat, with cadres urging him to stand from Perambur in Chennai, a stronghold seen as key for TVK's political momentum.Meanwhile, Vijay has been sharply critical of rival parties, especially the incumbent DMK, framing the election as a historic battle against "money-power politics" and positioning TVK as a people's movement.At this stage, the 175–180 seats prediction is circulating widely on social media and among supporters, but mainstream election projections from major outlets have not confirmed it as an official forecast.

# Indian Cricketer To Get Back Rs 5.7 Crore From Ex Wife!



It is already known that several Indian cricketers have been facing peculiar situations with regard to marriages and subsequent divorces. Now we have the case of former Indian cricketer Shikhar Dhawan, who is reportedly receiving a very favourable judgement from the Supreme Court.In a big relief to Indian cricketer Shikhar Dhawan, a Family Court in Delhi has ordered his former wife to return around Rs 5.72 crore to him. The court gave this decision after examining earlier orders passed by a Family Court in Australia.Earlier, the Australian court had directed Dhawan to pay the amount to his estranged wife under the concept of "property settlement." This concept is commonly used in Australian family law, where financial matters between a couple are settled after separation or divorce. Based on that order, Dhawan had paid the amount.However, the Delhi Family Court observed that the idea of property settlement, as applied in the Australian ruling, does not exist in the same way under Indian law. The court said that such a concept is not recognized in Indian matrimonial laws in the manner it was enforced abroad.After carefully reviewing the case, the Delhi court concluded that the payment made under the Australian order was not legally valid in India. Therefore, it directed that approximately Rs 5.72 crore be returned to Dhawan.This decision marks an important development in the ongoing legal dispute between Dhawan and his former wife and brings significant financial relief to the cricketer.

# H1B Visa Canceled In Abu Dhabi: What's Happening?

The United States, H1B visa is one of the most prestigious and sorted visas in the globe. It comes with a work permit in the United States, which makes it a dearly prospect for the Indian community. However, a social media post about an H1B visa cancellation at Abu Dhabi airport is going viral and creating concern among H1B holders. It is not clear whether the post is fully verified, but the details shared in the screenshots have caught attention.According to the post, a woman working on an H1B visa traveled to India in November. She and her husband completed their visa stamping on December 12. In January, while returning to the United States, they went through U.S. preclearance at Abu Dhabi airport.During questioning, she said that she stayed in India for around two months and used a mix of paid time off and some remote work. After this statement, she was sent for secondary inspection.Officers reportedly told her that working from India was not allowed because it was not mentioned in her LCA. They also said that getting paid while staying in India was against U.S. law. Her visa was then stamped "Cancelled and Withdrawn."However, her company's immigration attorney reportedly said there is no such specific rule and advised her to reapply for visa stamping. The problem is that currently there are no visa appointment slots available.This incident, whether fully confirmed or not, is a reminder that H1B holders must be very careful. Immigration rules can be interpreted strictly at ports of entry. Not everyone may be aware of all regulations, and officers have wide discretion. H1B employees should always consult their company's immigration team before traveling or working remotely from abroad.

# Does UK Owe This Indian Money From 100 Years?



In what could be considered an extremely interesting term of events, an Indian individual has claimed that the United Kingdom owes him money from over 100 years. Let us have a look into the story that is in development now.A 1917 war loan is now creating fresh debate about whether the British Empire could still owe money linked to colonial era contributions from India.Recent media reports say that descendants connected to Indian industrialist Seth Jamna Lal are exploring possible legal options regarding funds he subscribed to the British Indian War Loan in 1917.Historical records show that he contributed ?35,000 at that time. During World War I, many wealthy Indians supported the British government financially, as India was under British rule.In 1917, ?35,000 was a very large amount. If adjusted to present day value with long term growth and interest, some estimates suggest it could equal hundreds of crores today. This has sparked a wider discussion about historical financial accountability.The key question being raised is whether colonial era financial contributions can be legally pursued after more than a century. Legal experts point out that such cases are complex. They involve old financial systems, changes in governments, statutes of limitation, and international law. Proving continuous liability over 100 years would be extremely challenging. However, the issue goes beyond just money. It touches on history, recognition, and the larger global conversation about reparations and colonial responsibility.While no formal legal case has yet been confirmed, the discussion has reignited interest in how Indian wealth supported the British Empire and whether historical financial records still carry legal weight today.


# India Lost Rs 4.15 Lakh Crore Due To AI In 2 Months



The kind of impact that artificial intelligence is having on the global tech and support sector is becoming hard to anticipate with every passing day. Now it is being reported that India lost a war ?4.15 lakh crore in 2026 due to the AI evolution.Indian IT companies have lost nearly 50 billion dollars in market value so far in the first two months 2026 as fears around Artificial Intelligence continue to grow.The Nifty IT index has fallen 20.77 percent this year. Major companies have also seen sharp declines. TCS is down 19.95 percent. Infosys has dropped 21 percent. Wipro has fallen 24 percent. HCL Tech is down 17 percent. Investors believe that AI could seriously impact India's long standing IT outsourcing model.For almost 30 years, global companies depended on Indian IT firms for software support, system maintenance, and back office technology services. This model worked because Indian companies provided skilled workers at competitive costs. Large teams handled projects for clients across the world.Now, Agentic AI is changing that structure. Many global companies are starting to use advanced AI tools internally. These tools can complete tasks that earlier required big outsourced teams. AI can work faster and at a much lower cost, reducing the need for external IT services.Research recently warned that countries heavily dependent on white collar outsourcing may face major disruption as AI improves productivity. India is one of the most exposed economies in this shift.Similar trends were seen globally when an announcement by Anthropic wiped out over 15 billion dollars from cybersecurity stocks in just hours. If AI continues reducing enterprise labor costs, India's IT sector could face a serious challenge.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# పాకిస్తాన్ సెమీస్ ఆశలు ఇంకా చావలేదు- ఆ ఒక్క పాయింట్ తో.. రేసులో



టీ20 వరల్డ్ కప్ లో పాకిస్తాన్ సెమీఫైనల్ అవకాశాలు ఇప్పుడు సంక్లిష్టం. సూపర్ 8లో తొలుత న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షం వల్ల రద్దు కావడంతో ఒక్క పాయింట్ తోనే సరిపెట్టుకున్న పాకిస్తాన్ జట్టు.. తాజాగా ఇంగ్లాండ్ చేతిలో మట్టికరిచింది. ఇది ఆ జట్టుకు అతి పెద్ద లాస్. ఫలితంగా సల్మాన్ అఘా సేన తీవ్ర ఒత్తిడిలో పడింది. పాకిస్తాన్ చేతిలో ఉన్నది ఒక్క మ్యాచే. ఆ జట్టు తన తదుపరి మ్యాచ్ లో శ్రీలంకతో ఆడాల్సి ఉంది. ఈ నెల 28వ తేదీన ఈ మ్యాచ్ జరుగుతుంది.ఇంగ్లాండ్ చేతిలో ఓటమితో పాకిస్తాన్ ఖాతాలో ఉన్నది ప్రస్తుతానికి ఒక్క పాయింట్ మాత్రమే. పాకిస్తాన్ టోర్నమెంట్ నుంచి పూర్తిగా నిష్క్రమించట్లేదు. అవకాశాలు కూడా ఇంకా సజీవంగానే ఉన్నాయి. పాకిస్తాన్ సెమీఫైనల్‌కు చేరాలంటే శ్రీలంకపై భారీ అంతరంతో గెలవాల్సి ఉంటుంది. దీంతో పాటు ఇతర జట్ల ఫలితాలు కూడా అనుకూలంగా వెలువడాల్సి ఉంటుంది.28న శ్రీలంకతో జరిగే చివరి సూపర్-8 మ్యాచ్‌లో పాకిస్తాన్ గెలిస్తే, వారి ఖాతాలో గరిష్టంగా మూడు పాయింట్లు చేరతాయి. అంతమాత్రాన పాకిస్తాన్ సెమీఫైనల్‌కు అర్హత సాధించినట్లు కాదు. న్యూజిలాండ్ మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోవాలి. అప్పుడు పాకిస్తాన్ కంటే కూడా న్యూజిలాండ్ ఖాతాలో పాయింట్లు తక్కువ పడతాయి. ఆ స్థితిలో న్యూజిలాండ్ ఎలిమినేట్ అవుతుంది. సెమీస్ చేరే అవకాశం మరింత మెరుగుపడుతుంది పాకిస్తాన్ కు.న్యూజిలాండ్‌కు ఇంకా రెండు టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. శ్రీలంక, ఇంగ్లాండ్ తో తలపడాల్సి ఉంది. పాకిస్తాన్.. శ్రీలంకను ఓడించితే , న్యూజిలాండ్ ఆ రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోతే, పాకిస్తాన్ సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఈ స్థితిలో పాకిస్తాన్ మూడు పాయింట్లు, శ్రీలంక రెండు పాయింట్లు కలిగి ఉంటాయి దీంతో పాకిస్తాన్‌కు సెమీఫైనల్ టికెట్ లభిస్తుంది. శ్రీలంక నాకౌట్ అవుతుంది.ఒకవేళ న్యూజిలాండ్.. శ్రీలంకను ఓడించి, తర్వాత ఇంగ్లాండ్‌తో ఓడిపోయిందనుకుంటే అప్పుడు పాకిస్తాన్, న్యూజిలాండ్ రెండూ మూడేసి పాయింట్లతో సమానంగా నిలుస్తాయి. ఈ సందర్భంలో, నెట్ రన్ రేట్ సెమీఫైనల్ బెర్త్‌ను నిర్ణయిస్తుంది. అదే క్రమంలో న్యూజిలాండ్ తమ మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ గెలిస్తే, పాకిస్తాన్ సెమీఫైనల్ రేసు నుండి పూర్తిగా నిష్క్రమిస్తుంది. ఎందుకంటే న్యూజిలాండ్ ఈ రెండు విజయాలతో మొత్తం అయిదు పాయింట్లను సాధించి సులభంగా అర్హత పొందుతుంది.

# దెబ్బకు పాక్ కెప్టెన్ కుర్చీ కోళ్లు ఊడాయి!

టీ20 ప్రపంచ కప్ 2026లో పాకిస్థాన్ జట్టు వైఫల్యం ఆ దేశ క్రికెట్ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా సూపర్-8 దశలో ఇంగ్లాండ్‌తో జరిగిన కీలక పోరులో ఓటమి పాలవ్వడం.. ఆ జట్టు సెమీఫైనల్ అవకాశాలను దాదాపుగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో, పాక్ మాజీ స్టార్ పేసర్ మహమ్మద్ ఆమిర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుత టీ20 కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా భవిష్యత్తుపై మహమ్మద్ ఆమిర్ ఓ భారీ జోస్యం చెప్పాడు.పాకిస్థాన్‌కు చెందిన ఓ ప్రముఖ స్పోర్ట్స్ టాక్ షోలో పాల్గొన్న మహమ్మద్ ఆమిర్‌కు ఓ ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. వరల్డ్ కప్ తర్వాత కూడా సల్మాన్ అలీ ఆఘా కెప్టెన్‌గా కొనసాగుతారా? అని ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమిర్ ఏమాత్రం తడుముకోకుండా సమాధానమిచ్చారు. ఈ మెగా టోర్నీ ముగియగానే సల్మాన్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడం ఖాయమని ఆయన స్పష్టం చేశాడు. నాయకుడిగా జట్టును ముందుకు నడపడంలోనే కాకుండా, వ్యక్తిగత ప్రదర్శనలో కూడా సల్మాన్ ఘోరంగా విఫలమయ్యారని అమీర్ విశ్లేషించాడు.సల్మాన్ అలీ ఆఘా ప్రదర్శనను పరిశీలిస్తే ఆమిర్ విమర్శల్లో వాస్తవం కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆల్ రౌండర్‌గా జట్టులో కీలక పాత్ర పోషించాల్సిన సల్మాన్.. ఈ ప్రపంచకప్‌లో ఆడిన 5 మ్యాచ్‌ల్లో కేవలం 48 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్‌లోనూ కేవలం ఒకే ఒక్క వికెట్ పడగొట్టాడు. ఒక కెప్టెన్ ముందుండి జట్టును నడిపించాల్సింది పోయి, ఇలాంటి పేలవమైన ఫామ్‌తో జట్టుకు భారంగా మారడంపై ఆమిర్ అసహనం వ్యక్తం చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్.. ఈ రెండు విభాగాల్లోనూ ఆయన ప్రభావం చూపలేకపోవడం జట్టు ఓటములకు ప్రధాన కారణమని మహమ్మద్ ఆమిర్ పేర్కొన్నాడు.ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలిచే అవకాశాలు ఉన్నప్పటికీ చేజార్చుకుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు మాత్రమే చేయగలిగింది. సాహిబ్జాదా ఫర్హాన్ 63 పరుగులతో ఒంటరి పోరాటం చేసినప్పటికీ.. మిగిలిన బ్యాటర్లు ఎవరూ కనీసం 25 పరుగుల మార్కును కూడా దాటలేకపోయారు. ఇంగ్లాండ్ బౌలర్లు లియామ్ డాసన్, జోఫ్రా ఆర్చర్‌లు పాక్ బ్యాటింగ్ లైనప్‌ను కట్టడి చేశారు.165 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్‌కు ఆ జట్టు కెప్టెన్ హ్యారీ బ్రూక్ వెన్నుముకగా నిలిచారు. కేవలం 51 బంతుల్లోనే అజేయమైన శతకాన్ని బాది ఇంగ్లాండ్‌ను విజయతీరాలకు చేర్చారు. పాక్ బౌలర్ షాహీన్ అఫ్రిది 4 వికెట్లతో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ.. ఇతర బౌలర్ల నుంచి ఆశించిన సహకారం అందలేదు. ఫలితంగా 19.1 ఓవర్లలోనే ఇంగ్లాండ్ విజయం సాధించి సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ ఓటమితో పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించడం దాదాపు ఖాయం కావడంతో, ఇక పాక్ క్రికెట్ బోర్డు (రాజదీ) జట్టులో ప్రక్షాళన చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

# గ్రాండ్ వర్డ్ టెలివిజన్ ప్రీమియం షో మీ జీ తెలుగు

రాయల్ జర్నలిజం ఒంగోలు ఫిబ్రవరి 25

మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వెంకటేష్ నటించినలో మన శంకర వరప్రసాద్ గారు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఫిబ్రవరి 28న సాయంత్రం 5:30 గంటలకు.. మీ జీ తెలుగులో, జీ5లోనూ అందుబాటులో! గోలు, 25 ఫిబ్రవరి 2026: మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ మన శంకర వరప్రసాద్ గారు మళ్లీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ హై-ఆక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ థియేట్రికల్ రన్‌లో భారీ వసూళ్లు సాధించి, విస్తృత ప్రశంసలు అందుకుంది. మన శంకర వరప్రసాద్ గారు గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఫిబ్రవరి 28, శనివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన మన శంకర వరప్రసాద్ గారు ఫిబ్రవరి 11 నుంచి డిజిటల్ ప్లాట్‌ఫాం జీ5(జుజు5) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాని నిర్మించారు. మెగాస్టార్ చిరంజీవి శంకర వరప్రసాద్ పాత్రలో కనిపించగా, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి, కెథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.భీమ్స్ సెసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్‌తో ఈ సినిమా మరింత ఆకర్షణీయంగా మారింది. హృదయస్పర్శక కుటుంబ భావాలు, నవ్వులు పూయించే కామెడీ, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆత్మీయ ప్రదర్శనలతో అన్ని వయసుల ప్రేక్షకులకు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా నిలిచింది. డిజిటల్ వేదికపై కూడా సెన్సేషన్ సృష్టించిన ఈ చిత్రం జీ5లో సంచలనాత్మకంగా 500 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి ప్రేక్షకాదరణను మరింతగా చాటుకుంది. మెగా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మన శంకర వరప్రసాద్ గారు సినిమాని జీ5, జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూసేయండి.




# గ్లామర్ లుక్‌తో కట్టిపడేస్తున్న రుక్మిణి వసంత్



కన్నడ భామ రుక్మిణి వసంత్ అంటే మనకు వెంటనే గుర్తొచ్చేది 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాలో ఆ అమాయకపు చూపులు, పక్కింటి అమ్మాయిలాంటి రూపం. కేవలం నటనతోనే మెప్పించగలదు అనుకున్న ఈ బ్యూటీ, తాజాగా తనలోని గ్లామర్ యాంగిల్‌ను పరిచయం చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఒక అవార్డు ఫంక్షన్‌లో మెరిసిపోతూ తను చేసిన సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్. పద్ధతిగా కనిపించే రుక్మిణి, ఒక్కసారిగా స్టైలిష్ అవతారంలోకి మారడంతో ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. వివరాలు ఇలా వున్నాయి ..రుక్మిణి వసంత్ అనగానే ఇప్పటివరకు మనం ఒక డీసెంట్, పెర్ఫార్మెన్స్ ఓరియంటెడ్ హీరోయిన్‌గానే చూశాం. కానీ తాజాగా జరిగిన ఒక అవార్డు వేడుకలో ఆమె ఎంట్రీ ఇవ్వగానే అందరి కళ్ళు ఆమె మీదే నిలిచిపోయాయి. ఇక ఇప్పటివరకు సింపుల్ లుక్స్‌లో కనిపించిన ఈ కన్నడ కస్తూరి, తన స్టైల్ మార్చి 'నేను గ్లామర్ రోల్స్ కూడా చేయగలను' అని చెప్పకనే చెప్పింది. రెడ్ కార్పెట్ మీద ఆమె నడుచుకుంటూ వస్తుంటే, అక్కడ ఉన్న కెమెరాలన్నీ ఆమె వైపే తిరిగాయి. తన కాన్ఫిడెన్స్, ఆ ఎలిగెన్స్ చూసి నెటిజన్లు "రుక్మిణిలో ఇంతటి గ్లామర్ దాగి ఉందా?" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు.ఆ వేడుకలో రుక్మిణి ధరించిన డ్రెస్ గురించి ఇప్పుడు ఫ్యాషన్ ప్రియులు ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. లేత షాంపేన్ గోల్డెన్ కలర్ గౌనులో ఆమె ఒక దేవకన్యలా మెరిసిపోయింది. ఆ డ్రెస్ డిజైన్ కూడా చాలా రిచ్‌గా ఉంది. ఆఫ్-షోల్డర్ స్టైల్‌తో పాటు డీప్ నెక్ లైన్ ఉండటంతో ఆమె లుక్ మరింత గ్లామరస్‌గా మారింది. డ్రెస్ అంతా మెరిసిపోయే చిన్న చిన్న మెరుపులు, నడుము భాగంలో ఉన్న సున్నితమైన ఎంబ్రాయిడరీ వర్క్ ఆమెకు ఒక రాయల్ లుక్‌ను ఇచ్చాయి. ఆ డ్రెస్ ఆమె బాడీ షేప్‌కు తగ్గట్టుగా పర్ఫెక్ట్‌గా సెట్ అవ్వడంతో, రుక్మిణి ఆ ఫోటోల్లో చాలా స్టైలిష్‌గా కనిపిస్తోంది.ప్రస్తుతం రుక్మిణికి సంబంధించిన ఈ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా షేర్ అవుతున్నాయి. కేవలం కన్నడలోనే కాకుండా తెలుగు, తమిళ ప్రేక్షకులు కూడా ఆమె అందాన్ని పొగుడుతున్నారు. నటనలో ఇప్పటికే తన సత్తా చాటిన ఈ బ్యూటీ, ఇప్పుడు గ్లామర్ పరంగా కూడా మార్కులు కొట్టేయడంతో పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఆమె తలుపు తట్టే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో కమర్షియల్ సినిమాల్లో కూడా రుక్మిణిని ఇలాంటి బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ లుక్స్‌లో చూడాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. ఈ ఒక్క గ్లామర్ టచ్‌తో సౌత్ ఇండియాలో తన క్రేజ్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్లిందనే చెప్పాలి.

# రోషన్ మేక లో మరో హిడెన్ టాలెంట్.. తండ్రికి తగ్గ తనయుడే!



టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ అంటే తెలియనివారు వుండరు. రీసెంట్ గా వచ్చిన 'ఛాంపియన్' సినిమాతో తన నటనకు, లుక్స్‌కు మంచి మార్కులు కొట్టేసిన రోషన్, ఇప్పుడు వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో 'ఏమో ఏమో ఇది' షూటింగ్‌లో బిజీగా ఉండగా, తాజాగా క్లాసిక్ డైరెక్టర్ మోహనకృష్ణ ఇంద్రగంటితో మరో క్రేజీ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. తండ్రి శ్రీకాంత్ లాగే విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేయడానికి రోషన్ సిద్ధమవుతున్నాడు. ఈ కొత్త ప్రాజెక్ట్ పై టాలీవుడ్‌లో మంచి బజ్ నడుస్తోంది.శ్రీకాంత్ తెలుగు ప్రేక్షకులకు ఎంత ఇష్టమైన నటుడో మనందరికీ తెలిసిందే. ఆయన తనయుడిగా ఎంట్రీ ఇచ్చిన రోషన్, కేవలం వారసత్వాన్ని మాత్రమే కాకుండా ఆ టాలెంట్‌ను కూడా అందిపుచ్చుకున్నాడు. రీసెంట్‌గా వచ్చిన 'ఛాంపియన్' సినిమా ఆశించినంత విజయం సాధించకపోయినా, ఒక నటుడిగా రోషన్ ప్రతిభకు మాత్రం అందరూ ఫిదా అయ్యారు. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లలో తను చూపించిన ఈజ్, డైలాగ్ డెలివరీలో క్లారిటీ చూస్తుంటే.. తండ్రికి తగ్గ తనయుడు అనిపిస్తోంది. ఇప్పుడు తన తదుపరి చిత్రం 'ఏమో ఏమో ఇది' కోసం ప్రీతి ముకుందన్‌తో కలిసి రొమాంటిక్ మోడ్‌లోకి వెళ్తున్న రోషన్, గ్యాప్ లేకుండా మరో సినిమాను లైన్లో పెట్టడం విశేషం.మోహనకృష్ణ ఇంద్రగంటి అంటేనే మనకు 'అష్టా చమ్మా', 'సమ్మోహనం' వంటి ఆహ్లాదకరమైన సినిమాలు గుర్తొస్తాయి. ఇక తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రోషన్ కోసం ఇంద్రగంటి ఒక క్యూట్ లవ్ స్టోరీని సిద్ధం చేశారట. ఇందులో వినోదానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. 'ఏమో ఏమో ఇది' షూటింగ్ పూర్తయిన వెంటనే ఈ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉంది. ఇంద్రగంటి మార్కు క్లాస్ మేకింగ్ లో రోషన్ లాంటి యంగ్ హీరో కనిపిస్తే, ఆ మ్యాజిక్ కచ్చితంగా స్క్రీన్ మీద పండుతుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.ఈ కొత్త ప్రాజెక్ట్‌తో రోషన్ లోని మరో కొత్త కోణం బయటకు రాబోతోందని టాక్. సాధారణంగా రోషన్ సీరియస్ రోల్స్ లేదా లవర్ బాయ్ ఇమేజ్‌లో కనిపిస్తాడనుకుంటాం. కానీ, ఇంద్రగంటి సినిమాలో ఉండే సెటైరికల్ కామెడీని పండించడం అంటే మామూలు విషయం కాదు. తండ్రి శ్రీకాంత్ కామెడీ టైమింగ్‌లో దిట్ట. ఇప్పుడు రోషన్ కూడా అదే తరహాలో వినోదాన్ని పంచడానికి సిద్ధమవడం చూస్తుంటే, ఆయనలోని 'హిడెన్ టాలెంట్' ఈ సినిమాతో బయటకు రావడం ఖాయం. ఒక పక్క లవ్ స్టోరీ, మరోపక్క ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ సినిమా రోషన్ కెరీర్‌కు ఒక పెద్ద మలుపు కానుంది అంటున్నారు సినీ విశ్లేషకులు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM